విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

గురువారం 26 డిసెంబరు, 2024. 4 పేజీలు

క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు

- కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర -కావలి : చదువుతోపాటు క్రమశిక్షణ కలిగినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం రాత్రి కావలి పట్టణం శాంతి నగర్ లోని సెంటాన్స్ స్కూల్లో జరిగిన ప్రీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బందితో కలిసి ఆయన కేకును కట్ చేశారు. క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యేసు క్రీస్తు ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. పవిత్రమైన పాఠశాల ప్రాంగణంలోకి రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. 7 సంవత్సరాలు కష్టపడి చదివితే అది 50 సంవత్సరాల ఆనందానికి మార్గం అవుతుందన్నారు. విద్యార్థి దశలో చెడు మార్గాల వైపు వెళ్లకుండా సక్రమమైన మార్గంలో నడుచుకోవాలని, తల్లి దండ్రుల గురువుల సూచనలు పాటించాలని తెలిపారు. గెలిచినప్పుడు సంబరపడిపోవడం, ఓడినప్పుడు కుంగిపోవటం చేయకూడదని, ప్రతి అపజయం రేపటి విజయానికి నాంది అవుతుందని తెలిపారు.

నేటినుండి కందుకూరులో సిపిఐ శతాబ్ది ఉత్సవాలు

-ఓవి రోడ్ చౌడారెడ్డి స్థూపం నుండి ఉదయం 10 గంటలకు ప్రదర్శన ప్రారంభం.

-విక్కిరాల పేట రోడ్డు లోని విజయ బాలాజీ కళ్యాణ మండపం వద్ద శత వార్షికోత్సవ సభ.

-హాజరుకానున్న సిపిఐ రాష్ట్ర నాయకులు

-జయప్రదం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య పిలుపు.

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : పేదలకు అండగా నిలిచిన సిపిఐ శతాబ్ది ఉత్సవాల ప్రారంభ సభ కందుకూరులో నేడు గురువారం నిర్వహిస్తున్నట్లు సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి, కార్మిక వర్గానికి అండగా నిలిచి, రైతాంగ పోరాటాలలో ముందు నిలిచి పోరాటాలు చేసి, భూ పోరాటాల ద్వారా లక్షలాదిమంది పేదలకు భూములు అప్పగించి, తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమానికి నాయకత్వం వహించి, దేశంలోని పేదల సమస్యల పరిష్కారానికి ముందు నిలిచి పోరాడి సాధిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు గురువారం ఉదయం 10 గంటలకు ప్రజా ప్రదర్శన ప్రారంభమ వుతుందని తెలిపారు. కందుకూరులో ఓవి రోడ్ లోని చౌడారెడ్డి స్థూపం వద్ద నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా విక్కిరాల పేట రోడ్డు విజయ బాలాజీ కళ్యాణ మండపం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విజయ బాలాజీ కళ్యాణ మండపంలో శత వార్షికోత్సవ ప్రారంభ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ రావుల వెంకయ్య, హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అభ్యుదయ వాదులు, విద్యావంతులు, మేధావులు, సిపిఐ అభిమానులు, పార్టీ సభ్యులు, విరివిగా పాల్గొని ప్రదర్శన, శత వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, నాయకులు షేక్ హుస్సేన్, ఉప్పుటూరి మాధవరావు, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఆనందమోహన్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని 25 వ వార్డు ప్రశాంతి నగర్ ప్రార్థన మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా కందుకూరు శాసనసభ్యులు లిఇంటూరి నాగేశ్వరరావులి పాల్గొన్నారు..ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్ ను పాస్టర్లతో కలిసి కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఏసుప్రభు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు మరియు ఇతర నేతలు పాల్గొన్నారు.

క్రిస్మమస్ వేడుకలలో మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన రాష్ట్ర అర్ధిక పరిస్థితి ఆధ్వానంగా వుంది.రాష్ట్ర అర్ధిక ఇబ్బందుల నుంచి బయట పడే విధంగా చూడాలని ఏసుప్రభువుని కోరుకోవడం జరిగింది.గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన రాష్ట్ర అర్ధిక పరిస్థితి ఆధ్వానంగా వుందని రాష్ట్ర అర్ధిక ఇబ్బందుల నుంచి బయట పడే విధంగా చూడాలని ఏసుప్రభువుని కోరుకోవడం జరిగిందని రాష్ట్ర పురపాలక ,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. బుధవారం క్రిస్మమస్ సందర్భంగా నగరంలోని 13వ డివిజన్ పరిధిలోని యనమలవారి దిన్నె ప్రాంతంలో క్రిస్మమస్ పండుగ సందర్భంగా చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు.కేక్ కట్ చేసి చిన్నారులకు అందించారు.అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక పాఠశాలను మూసివేయడం జరిగిందన్నారు. దిని వలన అనేక పేద విద్యార్దులు విద్యకు దూరం అవుతారని అన్నారు. 2014-2019 మధ్య కాలంలో %ఎ=% హైస్కూల్ లో మిద్దెపైన జూనియర్ కాలేజ్ ను, మనిసిపాల్ కార్పరేషన్ ఆధ్వరంలో ఏర్పాటు చేసి, అందులో జూనియర్,సినీయర్ ఇంటర్ విద్యార్దులకు రెసిడెన్షియల్ హాస్టల్

సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో పలువురికి సన్మానం

విశాలాంధ్ర -కావలి : వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో సంస్థ గౌరవ సభ్యులు,వివిధ స్వచ్చేందసంస్థల గౌరవ అధ్యక్షులు, విశ్రాంత వసతిగృహ సంక్షేమాధి కారి,షేక్. ఖాదర్ బాష చాంద్ బేగం 50వ వివాహ వార్షికోత్సవం సంధర్భముగా దంపతులను దుస్సాలువ గులాబీ మాలలతో ఘనంగా సత్కరించి భారీ కేక్ కట్ చేసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. పై కార్యక్రమంలో రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మరియు సంయుక్త సేవా సంస్థ గౌరవ సభ్యులు ఎంవీ ప్రసాద్ రావు, సంయుక్త సేవా సంస్థ సభ్యులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, రఘుకుమార్ రెడ్డి, ఎమ్ అజిత్ బాబు, హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సయ్యద్ ఘనీ బాషా, సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ బాష ప్రభుత్వ వెనుక బడిన తరగతుల సంక్షేమశాఖ హాస్టల్ లలో వసతిగృహ సంక్షేమాధికారిగా అంకిత భావం తో విధులు నిర్వహించి అధికారుల మన్ననలు ప్రేమాభిమానములు పొందారని, ఉద్యోగ విరమణ తరువాత కూడ స్వచ్చేంద సంస్థలలో సేవలు అందిస్తు సేవా భావము తో పని చేస్తున్నారని, ప్రతి పురుషుని విజయం వెనుక శ్రీమతి యొక్క సహాయసహకారం ఉంటేనే సాధ్యమౌతుంది అని ఈ దంపతులు ఆయురారోగ్యాలతో, మరెన్నో పెండ్లిరోజులు జరుపుకోవాలని, మరెన్నో సేవా కార్యక్రమములు చేయాలని కోరారు.విశ్రాంత లెక్చరర్ ప్రసాద్ రావు ప్రేమ పూర్వకముగా దంపతులను, సత్కరించి ఆశీస్సులు తెలియ చేస్తు నూతన దుస్తులను అందచేశారు. ఖాధర్ బాషా మాట్లాడుతూ తమ యొక్క 50 వ పెళ్లి రోజు సందర్భంగా మిమ్మల్ని ఎంతో ప్రేమతో ఘనంగా సన్మానించిన సంయుక్త సేవా సంస్థ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.తన చివరి రక్తపు బొట్టు వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు

నేడే సిపిఐ శతాబ్ది ఉత్సవాలు

గాంధీ బొమ్మనుండి ప్రదర్శన ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పేదలకు అండగా నిలిచిన సిపిఐ శతాబ్ది ఉత్సవాల ప్రారంభ నెల్లూరులో సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో నేడు నిర్వహిస్తున్నట్లు సిపిఐ నెల్లూరు నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి ఒక ప్రకటనలో తెలిపారు. దేశ స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి,కార్మిక వర్గానికి అండగా నిలిచి, రైతాంగ పోరాటాలలో ముందు నిలిచి పోరాటాలు చేసి భూపోరాటాల ద్వారా లక్షలాది మంది పేదలకు భూములు అప్పగించి, తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమానికి నాయకత్వం వహించి, దేశంలోని పేదల సమస్యల పరిష్కారానికి ముందు నిలిచి పోరాడి సాధిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీఅని పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలో ఈరోజు సోమశిల ప్రాజెక్టు ఏర్పడిందంటే అది భారత కమ్యూనిస్టు పార్టీ యొక్క పోరాట ఫలితమే అలాగే ఈరోజు దేశంలో వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పడింది నెల్లూరు జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలోనే నెల్లూరు జిల్లాలోపునాదివేసుకున్న ఈవ్యవసాయకార్మిక సంఘం ఈరోజు దేశవ్యాప్తంగా విస్తరించిందని సాయి అన్నారు. సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు ఉదయం 10గంటలకు గాంధీ బొమ్మ నుండి ప్రజా ప్రదర్శన ప్రారంభమ వుతుందని తెలిపారు. సిపిఐ అభిమానులు, పార్టీసభ్యులు, విరివిగా పాల్గొని ప్రదర్శనజయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

కోడి పందెం రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర- కావలి రూరల్:కోడి పందెం స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి కోడి పందెం రాయుళ్లు అదుపులో తీసుకున్న ఘటన కావలి మండలం తుమ్మలపెంట శివారు ప్రాంతంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు కావలి రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి . రాజేశ్వర రావు ఉత్తర్వులు మేరకు కావలి రూరల్ స్ ఐ .తిరుమల రెడ్డి మరియు వారి సిబ్బందితో కలిసి బుధవారం మధ్యాహ్నము 2 గంటల సమయంలో కావలి మండలం, తుమ్మలపెంట గ్రామ శివారు ప్రాంతాల్లో కోడి పందాలు ఆడుతున్నారని సమాచారం రావడంతో కోడి పంది స్థావరాంపై దాడులు చేయటం ఈ దాడుల్లో 5 గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి సుమారు 5600 రూపాయల నగదును,3 కోడి పుంజులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎక్కడైనా గ్రామాలలో పేకాట, కోడిపందాలు ఆడుతున్నట్లు, గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నచో వెంటనే తెలియపరచవలసినదిగా ఇన్స్పెక్టర్ జి.రాజేశ్వర రావు కోరారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర:- మనుబోలు: మనుబోలు మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వేకువ జామున నుండే క్రైస్తవ సోదరులు చర్చిల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల కేంద్రమైన మనుబోలు కోదండరాంపురం లోని చర్చిల్లో అదే విధంగా అంబేద్కర్ నగర్ లోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కొమ్మలపూడి లోని పరిశుద్ధ యెహోవా లూథరన్ చర్చిలో రెవరెండ్ శరత్ చంద్ర చేసిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం గ్రామ టిడిపి నాయకులు మన్నెమాల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 60 వేల తో భోజన వసతి కల్పించారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా అన్ని చర్చిల్లో క్రిస్మస్ శోభ కనిపించింది ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యుత్ దీపాలు డిస్కో పేపర్లతో చర్చిలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మండల వ్యాప్తంగా క్రిస్మస్ శోభ కనిపించింది ఆ యేసు దేవుని కొరకు పాడిన పాటలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శిరీషా, రమేష్, తేజ, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డను వేధించిన వారిని అరెస్టు చేయకూడదా

విశాలాంధ్ర-ముత్తుకూరు: భర్త లేని ఆడబిడ్డను లైంగికంగా వేధించిన వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట శేషయ్యను అరెస్టు చేస్తే తమ ప్రభుత్వాన్ని నిందించడం సర్వేపల్లి మాజీ శాసనసభ్యులు కాకాని గోవర్ధన్ రెడ్డికి తగదని సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. బుధవారం సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలోబొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి మండల వెంకట శేషయ్య భర్త లేని మహిళని లైంగికంగా వేధించడంతో ఆ మహిళ ఫిర్యాదు పై పోలీసులు అతనిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. మండల వెంకట శేషయ్య నీ కాపాడుకోవాలని పరుగులు తీస్తూ మీడియా సమావేశాలు పెడతా హడావిడి చేస్తున్న కాకాని గోవర్ధన్ రెడ్డి బినామీ కబుట్టి ఆ బినామీ మహిళలను హరాస్ చేసిన అక్రమంగా భూముల ఆక్రమించిన ఎవరి మీద అయినా దాడి చేయించిన కోట్ల రూపాయలు గ్రావెల్ అమ్ముకొని దోచుకున్న ఫ్లెక్సీలు కటౌట్ లు చింపించిన ఆడ బిడ్డలని బెదిరించిన మాత్రం కాపాడుకోవడంలో కాకాణి పడుతున్న పాట్లు అంతా ఇంతా కాదన్నారు. వెంకట్ శేషయ్య ఏమన్నా సత్య హరిచంద్రుడ, బీసీల కోసం ఆయన ఏమన్నా ఆమరణ నీరహార దీక్ష చేశాడా, పేదల కోసం ఈయన ఏమన్నా పోరాటం చేశాడా, ప్రభుత్వ భూములు కాపాడడం కోసం ఈయన ఏమన్నా ఉద్యమాలు చేశాడా ,పేద బడుగు బలహీన వర్గాల కోసం వాళ్లు పడుతున్న కష్టాల కోసం ఈయన ఏమన్నా ఆస్తులు అమ్మి వాళ్ళకి ఒక పూట అన్నంపెట్టాడా ,ఏం చేశాడని కాకాణి గోవర్ధన్ రెడ్డి హడావిడి చేస్తున్నాడన్నారు. గోవర్ధన్ రెడ్డివాట్సప్, సోషల్ మీడియా ,హిజ్రాల భూకుంభ కోణాల ,గ్రావెల్ మాఫియా మాజీ మంత్రి కాకాణి నీ హయాంలో సర్వేపల్లి నియోజకవర్గం లో ఐదు పోలీస్ స్టేషన్లను నీ కనుసన్నాల్లో పెట్టుకొని నీ కార్యకర్తలు నీ పార్టీ నాయకులు ఆడబిడ్డలను వేధించిన అమాయకుల పైన దాడులు చేసిన నీ కార్యకర్తలపై కేసులు పెట్టినటువంటి పరిస్థితి నీకు తెలియదా. సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలు ప్రజా కూటమి ప్రభుత్వంలో పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, చట్టబద్ధంగా న్యాయబద్ధంగా రాజ్యాంగాన్ని గౌరవిస్తూ పరిపాలన కొనసాగుతా ఉంటే సిగ్గు లేకుండా ఒక సీఐని పట్టుకొని మా ప్రభుత్వం గెలిస్తే నీ అంతు చూస్తాం అని కారు కూతలు కోస్తున్నావే అంటే ఈ వైసీపీ పార్టీ మళ్లీ వస్తది అనుకుంటున్నావా అసలు వైసీపీ పార్టీకి రాజకీయ భవిష్యత్తు ఉందనుకుంటున్నావా అని జోష్ తెలిపారు. 2024 ఎన్నికలలో పొదలకూరు మండలంలో ప్రచారంలో ప్రజలని పబ్లిక్ మీటింగ్లో నాకు ఓటు వేయకపోతే మీ అంతు తేలుస్తానని చెప్పి సువ్వు బెదిరించిన రోజే నీకు రాజకీయ సమాధి ఏర్పడిందన్నారు. అదే విధంగా మళ్లీ ఈనాడు పోలీసులని మండల రెవెన్యూ అధికారుల్ని బెదిరిస్తున్నావంటే నీకు రాజకీయ భవిష్యత్తు లేకుండా పోయిందన్నారు. కాబట్టే ఏదో ఒక పార్టీలోకి మళ్ళీ దూరి అక్కడ చక్రం తిప్పుకుంటూ కక్ష సాధింపు చర్యలు చేపట్టాలనుకుంటున్నావేమో అంటే ఏ పార్టీలోకి పోవాలో నిర్ణయించుకున్నట్టు ఉండావు .మీ అక్రమ ఆస్తులని కాపాడుకోవడం కోసం నీ బినామిలని కాపాడుకోవడం కోసం ప్రయత్నం చేస్తున్నట్టు ఉన్నావన్న రు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, పినిశెట్టి మల్లికార్జున్, సందూరి శ్రీహరి, పొట్టూరు సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ, శాంతి, క్షమాగుణం వంటి విలువల్ని అనుసరిద్దాం

- కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర -కావలి : యేసుక్రీస్తు తెలిపిన ప్రేమ, శాంతి, క్షమాగుణం వంటి విలువల్ని అనుసరిద్దామని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు క్రైస్తవ సోదరులకు పిలుపునిచ్చారు. ఏసుక్రీస్తు బోధించిన సమానత్వం, సోదరభావం వంటి విలువలు ఆచరిస్తూ ముందుకు వెళ్లామని అన్నారు. ప్రపంచ మానవాళికి అత్యుత్తమ జీవన మార్గాన్ని చూపించి, దైవ కుమారుడిగా ఆరాధించబడుతున్న ఏసు క్రీస్తు జన్మదినం క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరులందరికీ ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన కావలి పట్టణంలోని కచేరి మిట్టలో గల సధరన్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్, వెంగళరావు నగర్ లోని అపోస్తులుల ఆశీర్వాద మందిరం, షాలేము క్రైస్తవ ప్రార్థన మందిరం, తుఫాన్ నగర్ లోని షారోను బాప్టిస్ట్ చర్చి, ఉదయగిరి బ్రిటి సమీపంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్, ఏబీఎన్ కాంపౌండ్ లోని జో లూయిస్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్, కచేరి మిట్టలోని చర్చ్ ఆఫ్ క్రైస్ట్, తుఫాన్ నగర్ లోని క్రైస్తవ సంఘం, తదితర చర్చిలలో జరిగిన ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. కేకు ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగ దినమని అన్నారు. ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చునని తన జీవితం ద్వారా నిరూపించిన క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయడమే మన ముందున్న కర్తవ్యమని తెలిపారు. ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకుందామన్నారు. సర్వ మానవాళికి మేలు కలగాలని ప్రభువును ప్రార్థిద్దామన్నారు.

నిరసన ప్రదర్శనలో పాల్గొనండి

విశాలాంధ్ర -కావలి: డిసెంబర్ 17 పార్లమెంట్ లో భారత హోమ్ మినిస్టర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసాడు. అంబేద్కర్ ను అవమానించే విధంగా అమిత్ షా మాటలు ఉన్నాయి. రాజ్యాంగం మీద ప్రమాణము చేసి ప్రభుత్వాన్ని నడుపుతున్న అమితాబ్ షా ఆ రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణం. ఇదే రాజ్యాంగం లేకపోతే అమిత్ షా ఎక్కడో చిరు వ్యాపారం చేసుకునేవాడు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, విలువలతో గద్దెనెక్కిన పాలకులు రాజ్యాంగ స్ఫూర్తి నీ తుంగలో తొక్కడం, సారి కాదు కనుక అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను భర్తరఫ్ చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం. మాల మహానాడు, అంబేద్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్, బి. సి. ఐక్యత, సమతా సైనిక దళ్, బుద్ధ విహార్, ముస్లిం మైనార్టీ సంఘాలు, దూదేకుల సంఘం, పిడిఎస్ యూ , బటా విద్యార్థి సంఘాలు, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా, కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు, కాంగ్రెస్ పార్టీ, సిపిఐ ఎంఎల్ పార్టీలు, విరసం, జనప్రకాషిణి, ఉపాధ్యాయ సంఘాలు, తదితరులు ఉమ్మడిగా సమావేశమై తీసుకున్న ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం. మాల మహానాడు నాయకులు ఆనంద్, బీసీ ఐక్యత నాయకులు వరప్రసాద్, మోహన్, సమతా సైనిక దళ నాయకులు సుందర్, ఉదయ్ భాస్కర్, జమ్మలపాలెం మాజీ సర్పంచ్ మాధవరావు, వామపక్ష నాయకులు పసుపులేటి పెంచలయ్య, కె.నాగరాజు, కరవది భాస్కర్, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ జిలాని, సిరాజ్ దూదేకుల సంఘం నాయకులు చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

బోరుకు మోటర్ ఏర్పాటు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారి పల్లి సచివాలయం దగ్గర నీటి వసతి లేకపోవడంతో ఇటీవల ప్రభుత్వం వారు బోర్ వేశారు కాని మోటర్ వేయకపోవడంతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చూచనల మేరకు గ్రామస్తులు మంగళవారం కొత్త మోటర్ బిగించారు. ఈ సందర్భంగా సచివాలయం దగ్గరకు వివిధ కారణాలతో వచ్చే ప్రజలకు, మరియు సిబ్బంది కి నీటి ఇబ్బందులు తొలగిపోయాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేమూరి రాజ,యల్లంపల్లి భరత్ కుమార్, పాలేటి రవి పాలేటి కొండయ్య మంచాల పెద్ద కొండయ్య మంచాల మాలకొండ రాయుడు మంచాల మోహన్ రావు పాల్గొన్నారు.

పేదలకు వస్త్రాలు పంపిణీ చేసిన కొండ్రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని 32వ డివిజన్ వెంగళరావు నగర్ పార్కు సమీపంలో నిర్వహించిన క్రిస్మస్ మహోత్సవ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రభువైన ఏసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ సందర్భంగా వెంగళ్ రావు నగర్ పార్కు సమీపంలో ఏర్పాటుచేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని కొండ్రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా ఆ ప్రాంతంలోని పేద ప్రజలకు మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్యతో కలిసి వస్త్రాలను ఆయన పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ లోక రక్షకుడైన ఏసుప్రభువు శాంతి, కరుణ, ప్రేమ, సమాధానాలకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ప్రతి ఒక్కరు క్రీస్తుయేసు చూపించిన మంచి మార్గాలలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్యను మనస్పూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నరసింహులు గౌడ్, స్వర్ణ ప్రసాద్, కార్యా నవీన్, దార్ల రమేష్, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, ఏసునాయుడు, మురళీకృష్ణరాజు, బెల్లంకొండ వెంకయ్య, అల్లాబక్షు, ముత్తంగి రామయ్య, మాలమహానాడు నెల్లూరు, తిరుపతి జిల్లాల అధ్యక్షులు బల్లి వెంకయ్య, జాన్ పీటర్, కట్టేటి మోహన్ కృష్ణ, 32, 33వ డివిజన్స్ ప్రజలు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రి ని సందర్శించిన అభివృద్ధి కమిటీ సభ్యులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరుపట్టణం లోని నూరు పడకల ఆసుపత్రిని అభివృద్ధి కమిటీ సభ్యులు ముప్పల భూషయ్య గద్దం మాలకొండయ్య సిగా తిరుపాలు లు సందర్శించి రోగులకు అందుతున్న సేవలు, ఆహారం నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తచేశారు. ఆసుపత్రి భవనాలకు ఉన్న మరమ్మత్తులను గుర్తించి అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు దృష్టికి తీసుకొని వెళ్లి నారు. ఈ సందర్భనలో బా జ పా నెల్లూరు జిల్లా యస్. టి. మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాధం వైకుంఠం మహిళా నాయకురాలు శ్రీమతి నల్లమోతుల నాగరాజ కుమారి పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి టోల్ ప్లాజా వద్ద బుధవారం ఎక్సైజ్ అధికారులు తనకీ లు చేపట్టగా ట్రావెల్ బస్సులో అక్రమంగా మద్యం తరలిస్తున్న ప్రకాశం జిల్లా సి ఎస్ పురం కు చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్టు ఎక్సైజ్ సీఐ లక్ష్మణ్ స్వామి తెలిపారు . అతని వద్దఉన్న 37 మిలట్రీ ఫుల్ బాటిల్ స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్ట్ చేసి కోర్టు లో హాజరుపరిచినట్టు సీఐ వెల్లడించారు.

అదాని పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అదాని వరల్డ్ స్కూల్ క్రిస్మస్‌ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభా మిశ్ర మాట్లాడుతూ విద్యార్థులలో కుల మత రహిత భక్తి భావం కలగాలి అని, సమైక్య భావనతో విద్యార్థులు మెలగాలని పాఠశాలలో ప్రతి పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుతామని తెలియజేస్తూ, ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు పాఠశాల వేదికపై నృత్యాలు, నాటికలు అద్భుతం గా ప్రదర్శించారని అలాగే విద్యార్థులు పండుగ సందర్భం గా సేవా కార్యక్రమం లో భాగంగా పేదలకు నిత్యావసర వస్తువులు పాఠశాల కు తెచ్చి ఇచ్చారని ఈ వస్తువులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం జనహిత వాత్సల్య అనాథ శరణాలయం వారికి అందించడం జరిగింది ఇందులో అదాని సైనిక్ ఆరవ తరగతి విద్యార్థులు పాఠశాల విద్యార్థి బృందం తరపున నాయకత్వం వహించి, సేకరించారు అని తెలియ జేశారు. ఈ విధంగా చేయడం ద్వారా విద్యార్థులలో సేవాభావం పెరుగుతుందని తెలియజేశారు. భక్తి భావంతో చేసే సేవ కార్యక్రమాలు విద్యార్థులలో సరైన సమైక్యతాభావనను కలుగచేస్తాయని వారి అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడుతాయని తెలియ జేశారు.ఈ సందర్భం గా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి విద్యార్థులకు స్వీట్స్ పంచారు.ప్రధానోపాధ్యాయురాలు అయిన శోభా మిశ్రా క్రిస్మస్ కేక్ ని కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు.ప్రతి ఒక్కరికి దేశ సమైక్యత భావనను తెలియ జేయడం లో వారి పాత్రని కొనియాడారు. ఇందులో పాఠశాల కో ఆర్డినేటర్స్ ఉష, సుమన్, దేవకీ లు, అడ్మిన్ బృందం పాల్గొని విద్యార్థులకు తల్లి తండ్రులకు శుభాకాంక్షలు తెలియ జేశారు ఈ వేడుకల్లో ఉపాధ్యాయ సహోపాధ్యాయ బృందం పాల్గొన్నారు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలో వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా మంగళవారం అర్ధరాత్రి నుండి ఉదయం వరకు చర్చిలలో ప్రత్యేక ప్రార్థన అనంతరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు చర్చలలో ఏసుక్రీస్తు పుట్టుక, ఎందుకు పుట్టాడు, దేవుని స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థన నేలటూర్లోని చర్చిలో జిల్లా పాస్టర్ల సంఘం అధ్యక్షులు జెర్మియా ప్రతి ఒక్కరు ఇతరుల పట్ల ప్రేమతో మెలగాలని జీసస్ క్రీస్తు ప్రబోధించాడని అలాగే గాజుల వాగులోని చర్చిలో ఫాదర్ ప్రత్యేక ప్రార్థన ముత్తుకూరు కొత్త హరిజనవాడ లో నూతనంగా ఏర్పాటు చేసిన చర్చిలో పాస్టర్ రవిచంద్ర ప్రత్యేక ప్రార్ధన లు నిర్వహించడం జరిగింది. అలాగే మండలంలోని పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.ముత్తుకూరు కృష్ణపట్నం పోర్టు పునరావాస కేంద్రం అయిన గలిలియా ప్రార్థన మందిరంలో క్రిస్టమస్ సందర్భంగా క్రిస్టియన్ సోదర సోదరీమణులతో, చిన్నారులతో కలిసి సంబరాలు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్ , సర్వేపల్లి మత్స్యకార సంఘం అధ్యక్షులు అక్కయ్య గారి ఏడుకొండలు ,గుంజి శ్రీను, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర -మర్రిపాడు: మర్రిపాడు మండల వ్యాప్తంగా పలు చర్చిలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చర్చిలలో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ వేడుకల్లో వైసీపీ మండల మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు ,మాజీ సర్పంచ్ రత్తమ్మతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు.అధికసంఖ్యలో పాల్గొన్న క్రైస్తవ సోదరులు పాస్టర్ల నుంచి ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏసు ప్రతిమను చర్చి ఆవరణంలో క్రైస్తవ సోదరులకు తెలియజేస్తూ ప్రత్యేక గీతాలు ఆలపించారు. అనంతరం కేక్ కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర:- మనుబోలు: మనుబోలు మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వేకువ జామున నుండే క్రైస్తవ సోదరులు చర్చిల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల కేంద్రమైన మనుబోలు కోదండరాంపురం లోని చర్చిలో అదే విధంగా అంబేద్కర్ నగర్ లోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కొమ్మలపూడి లోని పరిశుద్ధ యెహోవా లూథరన్ చర్చిలో రెవరెండ్ శరత్ చంద్ర చేసిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం గ్రామ టిడిపి నాయకులు మన్నెమాల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 60 వేల తో భోజన వసతి కల్పించారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా అన్ని చర్చిల్లో క్రిస్మస్ శోభ కనిపించింది ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరినొకరు పండుగ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యుత్ దీపాలు డిస్కో పేపర్లతో చర్చిలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మండల వ్యాప్తంగా క్రిస్మస్ శోభ కనిపించింది. ఆ యేసు దేవుని కొరకు పాడిన పాటలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శిరీషా, రమేష్, తేజ, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ సదస్సులో భూ సమస్యలకు పరిష్కారం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సు లందు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని డిప్యూటీ తహసీల్దార్ నాయబ్ రసూల్ అన్నారు.మంగళవారం మండలంలోని కాకుటూరు గ్రామం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామీణ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల సాధనకు రెవిన్యూ సదస్సులు వేదికలుగా ఉన్నాయని అన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమస్యను బట్టి కాలపరిమితి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రైతులు ఇచ్చిన అర్జీలు అన్నింటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రసాదు, మండలసర్వేయర్ గోపి రెడ్డి,ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ పావని రెడ్డి,వీఆర్ ఓ,రెవిన్యూ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ చార్జీల పెంపుపై పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైయస్ఆర్సీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసం నందు ఈ నెల 27వ తేదీన జరిగే కరెంట్ చార్జీలు బాదుడుపై వైయస్సార్ సీపీ పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భాష్యం పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు ::నెల్లూరులోని భాష్యం పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.భాష్యం విద్యా సంస్థలు నెల్లూరు జిల్లా జోనల్ ఇన్ చార్జి .లక్ష్మణ్ రావు ఆదేశాలు మేరకు క్రిస్మస్వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో పాస్టర్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై వారి అమూల్యమైన వాక్యాలను తెలియజేశారు. క్రిస్మస్ యొక్క ప్రాముఖ్యత తెలిపి ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు మేరిమాత, ఏంజెల్స్ వేషధారణలో వచ్చి చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాంతాక్లాజ్ వచ్చి పిల్లలకు మిఠాయిలు బహుమతులు ఇచ్చారు. పిల్లలు క్రిస్మస్ పాటలకు నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు భాష్యం ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, లిటిల్ ఛాంప్స్ హెచ్ యం. అస్మతాజ్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

గుంట బడి ఆక్రమణ జరగలేదు

విశాలాంధ్ర- నెల్లూరు :నెల్లూరు రైతు బజార్ సమీపంలోని గుంట బడి వద్ద ధనుంజయ అనే వ్యక్తి పాఠశాల స్థలాన్ని ఆక్రమించారని పిజిఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్కు సునీల్ కుమార్ ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు సర్వే చేసి ఆక్రమణ జరగలేదని తేల్చారు. అర్జీదారుడు ఆక్రమణ జరిగిందని తమ సమక్షంలో సర్వే చెయ్యాలని ఫిర్యాదును రీఓపెన్ చేశారు.దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఈ ఫిర్యాదుపైవిచారణ చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ జాయింట్ కలెక్టర్ కార్తీక్ కు సూచించారు. ఆ మేరకు జాయింట్ కలెక్టర్ మంగళవారం స్కూల్ వద్దకు స్వయంగావెళ్లి పరిశీలించి విచారణ చేశారు. తమ సమక్షంలో సర్వే చేయలేదని మరలా సర్వే చేయించాలని జాయింట్ కలెక్టర్ ను ఫిర్యాదుదుదారుడు కోరారు. సునీల్ బాబు కోరిన మేరకు మరల సమగ్రంగా సర్వే చేసి నివేదిక ఇవ్వాలని డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో మండల పట్టణ సర్వేయర్లు డిప్యూటీ సిటీ ప్లానర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో ఫ్లెక్సీల తొలగింపు

విశాలాంధ్ర-జలదంకి: మండల కేంద్రమైన జలదంకి లోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో అడ్డదిడ్డంగా పలు పార్టీల నేతలు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి,ప్రయాణికులకు ఇబ్బంది కలిగే విధంగా ఉన్నారు. అయితే ఈ విషయం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి రాగా ఇటీవల పలుమార్లు తన ఫ్లెక్సీలు ఉన్నా కూడా, ప్రయాణికుల సౌలభ్యం చూడాలంటూ ఫ్లెక్సీలు అన్నింటినీ తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాలు పట్టించుకోకుండా ఎమ్మెల్యే ఫ్లెక్సీలు కూడా ఉండడంతో తీస్తే ఏమవుతుందో అని ఉద్దేశంతో అధికారులు తొలగింపు కార్యక్రమం చేపట్టలేదు. ఇటీవల జలదంకి సచివాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల పంచాయతీ సెక్రటరీకి ఫుల్ వార్నింగ్ ఇచ్చారు. ఎన్నిసార్లు చెప్పినా అధికారుల తీరు మారలేదంటూ హెచ్చరించారు. దీంతో బుధవారం ఎట్టకేలకు ఫ్లెక్సీలను పంచాయతీ సిబ్బంది తొలగించారు. ఈ విషయంపై ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే తీరును ప్రశంసిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణలో యంఎస్ ఎంఈ

వృద్ధి మీద దృష్టి సారించిన శ్రీరామ్ ఫైనాన్స్

SHRIRAM
Finance

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: శ్రీరామ్ గ్రూప్‌లో ప్రతిష్టాత్మక కంపెనీగా ఉన్న శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గత ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో తన యంఎస్ ఎంఈలోన్ పోర్ట్‌ఫోలియోలో గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది.సెప్టెంబర్ 2024 నాటికి, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీరామ్ ఫైనా న్స్‌కి చెందిన యంఎస్ ఎంఈ ల నిర్వహణ ఆస్తుల విలువ 4,907.89 కోట్లుగా ఉండగా, తెలంగాణాలో ఆ విలువ 4,666.20 కోట్లుగా ఉంటోంది. శ్రీరామ్ ఫైనాన్స్‌కి చెందిన యంఎస్ ఎంఈ ల మొత్తం ఆమ్ విలువ సెప్టెంబర్ 30, 2024 నాటికి 32,299.68 కోట్లుగా ఉంది. సంస్థ పూర్తిస్థాయి వ్యాపారా నికి సంబంధించిన మొత్తం ఆమ్ ?2,430,42.55 కోట్లుగా ఉండగా, అందులో ఈ వాటా 13.29% వాటాగా ఉంది. భారతదేశం వ్యాప్తంగా 3,149 బ్రాంచీలతో విస్తారమైన నెట్‌వర్క్‌ను నిర్వహించడం ద్వారా విభిన్న ప్రాంతాల్లోని వినియోగదారులకు శ్రీరామ్ ఫైనాన్స్ సేవలు అందిస్తోంది. ఇందులో 423 బ్రాంచీలు పట్టణ ప్రాంతాల్లో ఉండగా, 1,043 బ్రాంచీలు పాక్షిక అర్బన్ ప్రాంతాల్లో, 1,683 బ్రాంచీలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. గ్రామీణ సమాజాలకు సేవలందించడంతో పాటు ఆర్థిక సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా చూడడం మరియు తక్కువ సేవలు మాత్రమే కలిగిన ప్రాంతాల్లో ఆర్థిక చేయూత ప్రోత్సహించడంలో భాగంగా, తమ బ్రాంచీల్లో ఎక్కువ భాగం గ్రామీణ భారతదేశంలో ఉండేందుకు శ్రీరామ్ ఫైనాన్స్ కృషి చేస్తోంది.కంపెనీ దార్శనికత గురించి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్,కె శ్రీనివాస్ మాట్లాడుతూ, యంఎస్ ఎంఈ లకు సహాయక పర్యావరణ వ్యవస్థను నిర్మించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో వృద్ధిని పెంపొందించేందుకు శ్రీరామ్ ఫైనాన్స్ కట్టుబడి ఉంది. కస్టమర్ సంతృప్తి, కార్యాచరణ నైపుణ్యం మరియు వ్యూహాత్మక భాగస్వామ్యాల మీద మా దృష్టి అనేది స్థిరమైన వృద్ధి సాధించడానికి మరియు భారతదేశ ఆర్థిక అభివృద్ధికి గణనీయంగా దోహదపడేలా చేస్తుంది" అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో, శ్రీరామ్ ఫైనాన్స్304 బ్రాంచీలు నిర్వహిస్తోంది. ఇందులో 30 బ్రాంచీలు పట్టణ కేంద్రాల్లో, 116 బ్రాంచీలు పాక్షిక పట్టణప్రాంతాల్లో158బ్రాంచీలు గ్రామీణ సమాజాల్లో ఉన్నాయి. అదే విధంగా, తెలంగాణలో, ఈ సంస్థకు 207 బ్రాంచీలు ఉండగా, అందులో 46 బ్రాంచీలు పట్టణ ప్రాంతాల్లో, 56 బ్రాంచీలు పాక్షిక-పట్టణ ప్రాంతాల్ల 105 బ్రాంచీలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. సులభంగా వ్యాపారం చేసే అవకాశంలో రాష్ట్రాలు సాధిస్తున్న స్థిరమైన అత్యుత్తమ ర్యాంకింగ్‌లకు అనుగుణంగా, ఆయా సానుకూల పరిస్థితులు ఉపయోగించుకోవడం ద్వారా, తన కార్యకలా పాలను మరింతగా పెంచుకునే లక్ష్యంతో శ్రీరామ్ ఫైనాన్స్ ముందుకు సాగుతోంది. నైపుణ్యం కలిగిన కార్మికులను అభివృద్ధి చేయడం, క్రెడిట్ పూచీకత్తు ప్రక్రియలు మెరుగుపరచడం కొత్త మార్కెట్ అవకాశాలు సాధించడం ద్వారా, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో వృద్ధిని వేగవంతం చేయాలని శ్రీరామ్ ఫైనాన్స్ యోచిస్తోంది. ఈ కంపెనీ యంఎస్ ఎంఈ లెండింగ్ పోర్ట్‌ఫోలియో మూడు ప్రధాన రంగాల్లో విస్తరించి ఉంది. అవి: తయారీ రంగం, సేవలు వర్తకం.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కావలి రూరల్ : కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కావలి రూరల్ మండలం లక్ష్మీపురం కు చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు మద్దులూరి రవి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వారి నివాసానికి చేరుకొని ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల సూచనలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని కోరారు. అలాగే కావలి రూరల్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు పెద్దినేని వెంకటసుబ్బయ్య ఉత్తర క్రియల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కావలి పట్టణం పుల్లారెడ్డి నగర్ కు చెందిన సమాధి యశోదమ్మ ఉత్తరక్రియల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కావలి పట్టణం ముసునూరులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ బైక్ షోరూంను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ప్రారంభించారు. పర్యావరణానికి హాని చేయని ఎలక్ట్రిక్ బైక్లను వాడటం వలన కాలుష్యాన్ని దూరం చేయవచ్చని తెలిపారు. వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎపికెఎటి డబ్ల్యూఏ ద్వితీయ వార్షికోత్సవ సభ



విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : ఎపికాత్వా (APKATWA)నెల్లూరు జిల్లా ద్వితీయ వార్షికో త్సవ సభ ఆదివారం నెల్లూరులో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నగరంలోని వెంకట్రామాపురం లో ఉన్న డాక్టర్ పోకల రవి డెల్టా హాస్పిటల్ లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు అధ్యక్షతన జరిగింది .ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు . రాష్ట్ర ఫౌండర్ కొల్లా నారాయణ, రాష్ట్ర ఫౌండర్ అధ్యక్షుడు పేరూరు ఫణీంద్ర కుమార్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పోతంశెట్టి రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిఠాయి వేణుగోపాల్ ఆధ్వర్యంలో తండ్రి లేని ఇద్దరు విద్యార్థులకు బెల్లంకొండ నిష్టారాణి, భువనేశ్వరం చంద్రిక ఒక్కొక్కరికి5000 రూపాయలు వంతున మిద్దెశ్రీనివాసులు (ఎమ్మెస్సార్ ఆక్వా) వారి సౌజన్యంతో 10000 అందించారు . ఎమ్మె స్సార్ కి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు పార్లపల్లి నాగేశ్వరమ్మ, కర్తన అరుణ ,జిల్లెల్ల రమేష్ ను ఘనంగా సన్మానించారు.